సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మార్చి 27, 2019

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (ఏఏసిఎస్) సెక్షన్ 35ఎ క్రింద నిబంధనలు (డైరెక్షన్స్)– హిందూ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పఠాన్కోట్, పంజాబ్**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 35ఏ, సబ్ సెక్షన్ (1) తో పాటు సెక్షన్ 56 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం సంక్రమించిన అధికారాలతో ప్రజా ప్రయోజనం దృష్ట్యా , భారతీయ రిజర్వు బ్యాంక్, హిందూ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పఠాన్కోట్, పంజాబ్కు మార్చి 25, 2019 తేదీ వ్యాపారముగింపు వేళల నుండి నిర్దేశాలను (డైరెక్షన్స్) జారీచేసింది. ఈ నిర్దేశాలు ఆ బ్యాంక్ పై అనేక ఆంక్షలు విధించాయి. నిర్దేశాల వివరాలను బ్యాంక్ వెబ్సైటు నందు మరియు బ్యాంక్ ప్రాంగణంలోను ఉంచడం జరుగుతుంది. పరిస్థితులను బట్టి భారతీయ రిజర్వు బ్యాంక్ తమ నిర్దేశాలలో మార్పు చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చు. అయితే, ఈ పై నిర్దేశాలు జారీ చేయబడిన కారణంగా, బ్యాంక్ లైసెన్స్ ను భారతీయ రిజర్వు బ్యాంక్ అన్యధా రద్దుచేసినట్లు ఎంతమాత్రం భావించరాదు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేవరకు, కొన్ని నిబంధనలతో బ్యాంక్ తమ బ్యాంకింగ్ వ్యాపారాన్ని కొనసాగిస్తుంది.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజరు

**పత్రికా ప్రకటన : 2018-2019/2298**